క్లుప్తంగా

విజయ దుర్గాంబిక ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రంగంపేట: గ్రామంలో మంచినీటి చెరువు వద్ద కొలువైన విజయ దుర్గాంబిక ఆలయ 31వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఉదయం అమ్మవారి అలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్న సమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, అన్నప్రసాదం స్వీకరించారు.

ఘనంగా గోగులమ్మతల్లి తీర్థం



గోగులమ్మతల్లి అమ్మవారు

రంగంపేట: పెదరాయవరం గ్రామంలో ఉన్న గోగులమ్మ తల్లి వార్షిక తీర్థ మహోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు విశేష ఏర్పాట్లు చేశారు. ఉదయం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి స్వరూపాలైన గరగలను గ్రామంలో ఇంటింటికీ ఊరేగించారు. గ్రామస్తులు నైవేద్యాలు సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. మ్యూజిల్ బ్యాండు, కోలాటం, కోయనత్యం, బాణసంచాలతో తీర్థం అంగరంగ వైభవంగా నిర్వహించారు.


ఉత్తమ పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలి



కోటపాడులో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

రంగంపేట: చిన్నారులందరూ తమ బాల్యం నుంచి మానవతా విలువలు నేర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుపు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం కోటపాడు గ్రామంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్య సాయి బాల వికాస్, సేవా సభ్యుల నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక శిక్షణ తరగతుల ఐదో రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం సమాజ సేవ చేయడం బాల్యం నుంచి నేర్చుకోవాలన్నారు. చదువుతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. జిల్లా ఆధ్యాత్మిక విభాగ సమన్వయ కర్త ఎన్వీ సాయిరాం మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవితకు ఈ శిక్షణా తరగతులు వెలుగుబాటగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా విభాగ సమన్వయ కర్త ఎల్.శ్రీనివాసరాజు, సజ్జెన్ కన్వీనర్ మలిరెడ్డి వీర్రాజు, సేవాదళ్ సభ్యులు అప్పారావు, శ్రీనివాస్, విష్ణు, శివ, రాధ, సత్యవేణి, ప్రభావతి, మంగతాయారు, గంగారత్నం, సురేఖ, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

సూర్యదేవునికి పంచామృతాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

పెదపూడి: జి.మామిడాడలో ప్రసిద్ధి చెందిన ఉష, ఛాయ, పద్మిని, సౌంజ్ఞ సమేత సూర్యనారాయణమూర్తి స్వామివారికి ఆదివారం పంచామృతాభిషేక ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. సూర్యదేవుడి దర్శనానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు రేజేటి వెంకటనరసింహాచార్యులు ఆధ్వర్యంలో పండితులు విశేష పూజలు వ్రతాలు నిర్వహించారు. ఆలయ కమిటీవారు భక్తులకు తీర్థ ప్రసాదాలు, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఉచిత విద్య, వైద్యం, తాగునీరు లక్ష్యం

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం, తాగునీరు అందించే లక్ష్యంగా జనవాహిని పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్‌బాబు తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సాధన, 55 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై పోరాటం సాగిస్తామన్నారు.

వృత్తిదారులకు అండగా జగనన్న చేదోడు

- నాయీ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లకు లబ్ధి
- ఏటా రూ.10 వేల ఆర్థిక సాయం

బిక్కవోలు: చేతి వృత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ చేదోడు పథకాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే నాలుగు విడతల్లో సాయం అందించింది. ప్రభుత్వ సాయం సొమ్మును వారంతా తమ వృత్తికి సంబంధించిన వస్తువుల కొనుగోలుకు, షాపు అద్దెలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులకు ఉపయోగించుకున్నారు. ఏటా క్రమం తప్పకుండా ఆర్థిక సాయం అందించడంపై చేతి వృత్తిదారులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ చేదోడుతో పాటు తమ కుటుంబాలకు అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా, రైతు భరోసా వంటి పథకాలు కూడా అందుతున్నాయని సంతోషం వెలిబుచ్చుతున్నారు.

అనపర్తి నియోజకవర్గంలో వైఎస్సార్ చేదోడు ద్వారా లబ్ధి వివరాలు

మండలం	లబ్ధిదారులు	నాలుగు విడతల్లో అందిన సాయం (రూ.కోట్లలో)
అనపర్తి	881	3.52
బిక్కవోలు	604	2.41
పెదపూడి	468	1.87
రంగంపేట	652	2.60
	2,605	10.42



కొమరిపాలెం రేవులో దుస్తులు ఉతుకుతున్న రజకులు

చాలా సంతోషంగా ఉంది



నాకు గతంలో ఏ ప్రభుత్వం ఎలాంటి సాయం చేయలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వైఎస్సార్ చేదోడు పథకం కింద నాలుగు విడతల్లో రూ.40 వేలు అందుకున్నాను. సదరు సొమ్ముతో మా వృత్తికి సంబంధించిన వస్తువుల కొనుగోలు, విద్యుత్ బిల్లులకు ఉపయోగపడుతుంది. చాలా సంతోషంగా ఉంది.

– పేరూరి దుర్గారావు, నాయీ బ్రాహ్మణుడు, కాపవరం

జీవితాంతం రుణపడి ఉంటాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ చేదోడు పథకాన్ని ప్రవేశపెట్టి చేతి వృత్తిదారులకు ఏటా రూ.10 చొప్పున ఇస్తున్నారు. ఇప్పటికే నేను నాలుగు విడతల్లో కలిపి రూ.40 వేలు అందుకున్నాను. కుల వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మాకు ఇంతటి సాయం చేస్తున్న సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

– పైన నాగరాజు, రజకుడు, కొమరిపాలెం

టైలర్లను ఆదుకున్నారు



రెడీమేడ్ దుస్తుల రాకతో పోటీ పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్న మాలాంటి టైలర్లను ప్రభుత్వం ఆదుకుంది. ఏటా రూ.10 వేలు ఇస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు. అందుకే ఇంకా ఈ వృత్తిలో కొనసాగగలుగుతున్నాం. ఇలా గతంలో ఎవరూ సాయం చేయలేదు.

– యాసలపు రామకృష్ణ, టైలర్, పందలపాక

వైఎస్సార్ సీపీ అభ్యర్థి జక్కంపూడి రాజాను గెలిపిద్దాం

- కార్మిక యోధుడు జక్కంపూడి రామ్మోహనరావుకు నివాళులర్పిద్దాం
- వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ సీనియర్ నేత అడపా వెంకటరమణ



మధురపూడి: వైఎస్సార్ సీపీ అభ్యర్థి జక్కంపూడి రాజాను గెలిపించి, దివంగత నేత, కార్మిక యోధుడు జక్కంపూడి రామ్మోహనరావుకు ఘనంగా నివాళులర్పిద్దామని వైఎస్సార్ సీపీ కార్మిక సంఘం సీనియర్ నేత అడపా వెంకటరమణ రాజానగరం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నడుస్తున్న జగనన్న తరహాలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన జక్కంపూడి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు,. రూ.1,770 కోట్లతో అభివృద్ధి, 1,370 కోట్లతో సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత రాజాకు దక్కుతోందన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో రాజానగరం నియోజకవర్గాన్ని నిలిపి, అందరి మన్ననలను పొందిన రాజాకు ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం

- టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు
- స్వాగతం పలికిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



కొండగుంటూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ఎన్నికల సమయంలో ఇష్టానుసారం హామీలిచ్చేసి, అధికారంలోకి వచ్చాక మొహం చాటేసే నాయకులు కావాలా?, ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చి, ప్రజలకు అండగా నిలిచే పాలకులు కావాలో మీరే నిర్ణయించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని కొండగుంటూరు, కొండగుంటూరుపాకలులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై ఆయా గ్రామాలకు చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు మోటారు సైకిళ్ల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం క్యాడర్‌తోపాటు ఇంటింటికీ వెళ్లి, గడచిన ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అందుకున్న ప్రయోజనాలను గుర్తు చేశారు. ఆయా ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పేదల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఈ ఎన్నికలలో 'ఫ్యాను' గుర్తుకు ఓటు వేసి, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అధికారం కోసం ప్రతిపక్షాలు కూటమి పేరుతో ఆడుతున్న డ్రామాలను నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏవిధంగా టోకరా వేసింది గుర్తు చేశారు.

ఇతర పార్టీల నుంచి పెరుగుతున్న చేరికలు

నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మండలంలోని కొండగుంటూరు, కొండగుంటూరుపాకలులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సమక్షంలో పై పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజా పార్టీ కండువాలు మెడలో వేసి, స్వాగతం పలికారు. కూటమిలో నేతల మధ్య సరైన సయోధ్య లేకపోవడంతో విసుగుచెంది, ఐదేళ్ల జగనన్న పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరినట్టుగా వారు తెలిపారు.



ర్యాలీతో స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ కేడర్

జననేత జగనన్నను ఆశీర్వదించండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీమణి సత్తి ఆదిలక్ష్మి
- బలభద్రపురంలో రెండో రోజు ఇంటింటా ఎన్నికల ప్రచారం



బలభద్రపురం ప్రచారం చేస్తున్న ఆదిలక్ష్మి

బిక్కవోలు: జగనన్న జనం మెచ్చిన నాయకుడని మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి సత్తి ఆదిలక్ష్మి అన్నారు. ఆదివారం బలభద్రపురం ఎన్నికల ప్రచారం భాగంగా రెండో రోజు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి ప్రచారం చేశారు. ఆమెకు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మే 13 న తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి తన భర్త డాక్టర్ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డిలకు రెండు ఓట్లలో ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలోని సర్పంచ్ బుంగా రామారావు, ఉపసర్పంచి నల్లమిల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు మేడపాటి ఆనందరెడ్డి, వీరాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణ సేవా సమితి కార్యవర్గం ఎన్నిక



సమితి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుబ్బారెడ్డిని సత్కరించిన కార్యవర్గ సభ్యులు

అనపర్తి: స్థానిక శ్రీరామకృష్ణ సేవా సమితి నూతన అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి ఎనిమిదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక అనపర్తి ప్రాంతీయ కోళ్ల రైతుల సంక్షేమ సంఘం కల్యాణ మండపం సెమినార్ హాలులో సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024–2025 సంవత్సరానికి గాను సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులుగా సత్తి వెంకటరెడ్డి(బుల్లితమ్ము), తేతలి సుందర రామారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), పీవైఎస్వీ సతీష్, ప్రధాన కార్యదర్శిగా నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శులుగా తాడి చంద్రశేఖర్‌రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి(289), కొవ్వూరి సత్తిరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి(లెఫ్ట్), కోశాధికారి దాట్ల ప్రతాప్ వర్మతోపాటు మరో 30 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి , రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో ఔత్సాహికులైన వారిని భాగస్వాములను చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. నూతన కార్యవర్గాన్ని రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితరులు అభినందించారు.

హామీ ఇస్తే నిలబెట్టుకునే నాయకుడు జగన్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యానారాయణరెడ్డి
- పందలపాకలో ఇంటింటా ఎన్నికల ప్రచారం



పందలపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: ఒక్కసారి మాట ఇచ్చాడంటే కట్టుబడి ఉంటారు, ఎంత కష్టమొచ్చినా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పందలపాక గ్రామంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంటే ఒక నమ్మకం అని మరోసారి నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ద్వారా నిరూపితమైందన్నారు. నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ప్రజలకు అదనపు ప్రయోజనాలను చేకూర్చేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజి, పార్టీ జేసీఎస్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గండి వాసు, కొంకుదురు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యులు యాసలపు శ్రీనివాస్, నాయకులు కర్రి ఇన్రారెడ్డి, వల్లూరి పరుశురామచౌదరి మాస్టార్, పడాల దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి

అనపర్తి నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు రామ సతీష్



వెంకటాపురంలో సర్పంచ్ గంగరాజును సత్కరిస్తున్న రామ సతీష్

రంగంపేట: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అనపర్తి నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు వల్లభశెట్టి రామ సతీష్ పిలుపునిచ్చారు. వెంకటాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన 58 నెలల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరినీ ఆదుకున్నారని అటువంటి వ్యక్తిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేయడానికి మనమందరం పాటు పాడాలన్నారు. అనంతరం సర్పంచ్ గంగరాజు, కన్వీనర్ వెంకట రమణ, ఎంపీటీసీ సత్తిబాబు తదితరులను రామ సతీష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ మాగాపు వెంకట రమణ, సర్పంచ్ ముంగి గంగరాజు, జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షుడు మంగిన రాంబాబు, ఎంపీటీసీ సురుకుర్తి సత్తిబాబు, మండల కాపునాడు అధ్యక్షుడు మాగాపు కాశిబాబు, ఉప సర్పంచ్ అంచూరి శ్రీను, విజయబాబు, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్ముకున్న వారికి కొంగు బంగారం పోలేరమ్మ

రాజమహేంద్రవరం సిటీ: అమ్మ దయ, చల్లని దీవెనలు ఉంటే జీవితంలో ఒడిదొడుకులే ఉండవని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని 10వ డివిజన్ మోరంపూడి పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో గరగలు, డప్పు వాయిద్యాలు, పలువురు కళాకారుల విచిత్ర వేషధారణల విన్యాసాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆ జగన్మాతను నమ్ముకున్న వారికి కొంగు బంగారమై కాపాడుతుందన్నారు. పోలేరమ్మను చూడగానే మనసు భక్తిపారవశ్యంతో ఉప్పొంగిందన్నారు. రాజమహేంద్రవరం నగర వాసులపై కరుణా కటాక్షాలు పరిపూర్ణంగా ప్రసరింపజేయమని కోరినట్లు తెలిపారు.

ముస్లింల ప్రయోజనాలు కాపాడాలి

వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు విక్టరీ ఖాదర్ భాషా



సమావేశంలో పాల్గొన్న విక్టరీ ఖాదర్ బాషా, ఎంపీ భరత్‌రామ్, డాక్టర్ శ్రీనివాస్, రౌతు తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: మతతత్వ బీజేపీతో జతకట్టి ముస్లింల ప్రయోజనాలకు భంగం కలిగిస్తామన్న తెలుగుదేశం, జనసేన కూటమి పక్షాల అభ్యర్థులను చిత్తుగా ఓడించి తమ సత్తా చాటేందుకు ఆంధ్ర రాష్ట్ర ముస్లిం సమాజం అంతా కంకణబద్ధులై కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు విక్టరీ ఖాదర్ బాషా పిలుపునిచ్చారు. ఆదివారం రాజమహేంద్రవరంలో స్థానిక రజక కల్యాణ మంటపంలో జరిగిన మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల ప్రయోజనాల పట్ల ఎటువంటి శ్రద్ధ లేని దుర్మార్గుడు చంద్రబాబు నాయుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు ఇచ్చిన 4శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని కూటమి పక్షమైన బీజేపీ నాయకులు పదే పదే ప్రకటిస్తున్నా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు దానిని ఖండించకపోవడం మైనార్టీల ప్రయోజనాలు పట్ల వారికున్న చిన్నచూపునకు నిదర్శనమన్నారు. ముస్లింలకు దేశంలోనే అత్యధిక ప్రయోజనాలు చేకూర్చిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారన్నారు. ముస్లింలకు సంక్షేమాన్ని, విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో మేలు చేయడానికి తనకు తానే పోటీగా పనిచేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్, సిటీ అసెంబ్లీ అభ్యర్థి మార్గాని భరత్‌రామ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్గాని భరత్‌రామ్, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడని నాయకుడు ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. ఇప్పటికే నగరంలో సుమారు రూ.15 కోట్ల విలువచేసే 30 సెంట్ల స్థలాన్ని ముస్లింల షాదీ ఖానా కోసం కేటాయించామన్నారు.

జగనన్న సంక్షేమ పాలనను తెచ్చుకుందాం

- ఎమ్మెల్యే రాజా సతీమణి జక్కంపూడి రాజశ్రీ
- సీతానగరం మండలం వెదుళ్లపల్లిలో ఇంటింటి ప్రచారం



వెదుళ్లపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న జక్కంపూడి రాజశ్రీ

మధురపూడి: సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలిచిన జగనన్న పాలనను తిరిగి తెచ్చుకుందామని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి జక్కంపూడి రాజశ్రీ ఓటర్లను కోరారు. ఆదివారం సీతానగరం మండలం వెదుళ్లపల్లి గ్రామంలో గడపగడపకూ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి తన భర్త జక్కంపూడి రాజాను ఆశీర్వదించమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎనలేని కృషి చేసినట్టు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారుల బ్యాంకుఖాతాలో నేరుగా నగదు జమ చేసిన ఏకైక ప్రభుత్వమిదే అన్నారు. అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకు పథకాలందజేసిన ఘనత జగనన్నకే దక్కుతోందన్నారు. మెట్ట ప్రాంతమైన రాజానగరం నియోజకవర్గంలో రెండవ పంటకు సాగునీరందించడంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రత్యేక కృషి చేసినట్టు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గోదావరి ఎగపోటు కారణంగా రైతుల పంటపొలాలు ముంపునకు గురవుతున్న సమస్యకు రూ.92 కోట్ల రూపాయల నిధులతో తొర్రిగెడ్డపైన రివర్స్ పంపింగ్ స్కీమ్ ప్రాజెక్టు ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపనున్నారన్నారు. స్థానిక మహిళలు రాజశ్రీకి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

- ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి వేణుకు జన నీరాజనాలు
- కోలమూరులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మంచి జరుగుతుందని రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రజలకు వివరించారు. కోలమూరు గ్రామంలో తాటికొండ విష్ణుమూర్తి, పడాల వీరప్రసాద్, పరిమి దుర్గారావుల ఆధ్వర్యంలో పాతకోలమూరు, కొత్తకోలమూరు, బీసీ పేట, ఓసీల ప్రాంతాల్లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 58 నెలల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కోసం ఏవిధంగా నిలబడతారో వివరిస్తూ ముందుకు వెళ్తూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంత్రి వేణు కోరారు. ప్రచారంలో మంత్రి వేణుకు ప్రజలు హారతులు పట్టి, జైజగన్..జై వేణు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి వేణు హామీ ఇచ్చారు.